క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భూపాలపల్లి రూరల్: పట్టణంలోని మంజూరు నగర్ ఫీడర్ మరమ్మతుల నేపథ్యంలో పలు కాలనీల్లో నేడు(ఆదివారం) విద్యుత సరఫరాలో అంతరాయం కలుగుతుందని పట్టణ విద్యుత్ శాఖఏఈ విశ్వాస్‌రెడ్డి తెలిపారు. జవహర్ నగర్ కాలనీ, 5 ఇంక్లైన్, లారీల అడ్డా, మైసమ్మ కాలనీ, కలెక్టర్ కార్యాలయం మంజూరు నగర్, బీసీ కాలనీ, పుల్లూరి రామయ్యపల్లి, వెంకటేశ్వరకాలనీ, వెంగల్‌రావు వెంచర్, జీఎంఆర్ వెంచర్, కుందూరుపల్లి, మాధవరావుపల్లి ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.

సన్మానం



రేగొండ: మండల కేంద్రానికి చెందిన బొట్ల సుధాకర్ ఇటీవల జిల్లా కోర్టులో ప్రభుత్వ ప్లీడర్‌గా నియమితులయ్యాడు. ఈ సందర్భంగా ఆయనను కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోతు రవీందర్ శాలువతో సన్మానించారు. ప్రజా ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీలకు సముచిత స్థానం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బానోతు చందులాల్, ధరంసోతు రవి పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

మొగుళ్లపల్లి: రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పింగిలి సురేందర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భూ భారతి పోర్టల్లో ఈ సంవత్సరం జూన్ 05 నాటికి కొత్తగా భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులతో పాటు, ఇంతకుముందు రైతు బీమా చేసుకోని వారు ఈనెల 13లోపు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారికి (ఏఈఓ) దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆధార్ ప్రకారం 18 నుంచి 59 సంవత్సారాల వయసు ఉన్న రైతులు అర్హులన్నారు. దరఖాస్తు చేసే రైతులు భూమి పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, నామినీ ఆధార్ జిరాక్స్ స్వయంగా వచ్చి దరఖాస్తు ఫారం మీద సంతకం చేసి ఏఈఓకు అందజేయాలని సూచించారు.

చేయూత

వెంకటాపురం(ఎం): ములుగు మండలం అబ్బాపూర్ గ్రామానికి చెందిన బొజ్జ అరుణాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో అతడితో కలిసి మండల కేంద్రంలోని హైస్కూల్‌లో 1989–90లో పదో తరగతి చదువుకున్న స్నేహితులు శనివారం చేయూతనందించారు. మృతుడి కుమార్తె అభినయ పేరు మీద రూ.20వేలు పోస్టాఫీసులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి బాండ్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు పోశాల వీరమల్లు, కొంపెల్లి రవీందర్‌రెడ్డి, సయ్యద్ వలీపాషా, రెడ్డి రవీందర్, దగ్గు ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలోని కాటాపూర్‌లో గుండెపోటుతో సమ్మయ్య ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని మాజీ జెడ్పీటీసీ రామసహాయం శ్రీనివాస్‌రెడ్డి శనివారం పరామర్శించారు. పార్టీ నాయకులతో కలిసి రూ.10వేల నగదు, 50 కిలోల బియ్యం అందజేశారు. అలాగే ఇటీవల మృతి చెందిన జూపాక లక్ష్మినర్సమ్మ కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం ఆర్థిక సాయం అందజేశారు. మాజీ సర్పంచ్ జాజ చంద్రం, నాయకులు రాజమోగిళి, రమేశ్, ఇందరాపు లాల య్య, ఎండీ దివలర్‌ఖాన్, రంగు సత్యనారాయణ, వెంకటేశ్, రాంబాబు, లక్ష్మినర్సయ్య, మహేశ్వరచారి, కృష్ణ పాల్గొన్నారు.

కాటారం: మంత్రి శ్రీధర్‌బాబుకు రాఖీ కడుతున్న మహిళలు



కాటారంలో..



భూపాలపల్లి అర్బన్: ముస్లిం సోదరుడికి రాఖీ కడుతున్న గీత



ఘనంగా రాఖీ పౌర్ణమి



భూపాలపల్లి రూరల్: ఎమ్మెల్యే సత్యనారాయణరావుకు రాఖీ కడుతున్న మహిళలు

జిల్లా వ్యాప్తంగా రాఖీ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. దూర ప్రాంతాల నుంచి సోదరీమణులు పల్లెలకు చేరుకున్నారు. సోదరులకు రాఖీలను కట్టి స్వీట్లను తినిపించారు. రాఖీ కట్టిన ఆడపడుచులకు ఆనవాయితీ ప్రకారంగా వారికి ఉన్నంతలో కానుకగా కొందరు నూతన దుస్తులు, మరికొందరు నగదు, ఇంకొందరు బంగారు ఆభరణాలను కానుకగా ఇచ్చి ఆప్యాయతను చాటుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



కాళేశ్వరంలో సోదరుడికి రాఖీ కుడుతున్న సోదరి



మొగుళ్లపల్లిలో..



మొగుళ్లపల్లి: రంగాపురంలో..



కొత్తపల్లిగోరిలో సోదరుడికి రాఖీ కడుతున్న దివ్య



చిట్యాల: పోలీస్ స్టేషన్‌లో రాఖీ కడుతున్న మహిళా కానిస్టేబుళ్లు



తాడిచర్లలో..



టేకుమట్లలో..



భూపాలపల్లి పట్టణంలోని రెడ్డి కాలనీలో..



మల్హర్: కొయ్యూరులో తమ్ముడికి రాఖీ కడుతున్న అక్క



భూపాలపల్లి అర్బన్: ఎమ్మెల్సీ కవితతో హైదరాబాద్‌లో రాఖీ కట్టించుకుంటున్న జాగృతి జిల్లా అధ్యక్షుడు హరీశ్‌రెడ్డి

భూపాలపల్లి అర్బన్ అంబేడ్కర్ సెంటర్‌లో కేక్ కట్ చేస్తున్న నాయకులు



కాటారంలో..



యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలను జిల్లా వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



చిట్యాల: ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



కాళేశ్వరంలో..



రేగొండలో..

నిరుపయోగంగా భవనం

- జిల్లా కేంద్రానికి తరలించిన ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం
- ఇబ్బంది పడుతున్న అంగన్‌వాడీ టీచర్లు, ప్రజలు
- చిట్యాలలో తిరిగి ఏర్పాటు చేయాలని వేడుకోలు



నిరుపయోగంగా ఉన్న ఐసీడీఎస్ ప్రాజెక్టు భవనం

చిట్యాల: మండల కేంద్రంలో ఉన్న ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయ భవనం నిరుపయోగంగా ఉంది. గత ప్రభుత్వ హయాంలో కార్యాలయాన్ని జిల్లా కేంద్రానికి తరలించడంతో ఆ భవనం అలంకారప్రాయంగా మిగిలింది. జిల్లా కేంద్రానికి తరలించడంతో చిట్యాల, మొగుళ్లపల్లి, టేకుమట్ల మూడు మండలాలకు చెందిన అంగన్‌వాడీ సిబ్బంది, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రాజెక్టు సమావేశాలు నిర్వహిస్తే జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తున్నారు. దీంతో అంగన్‌వాడీ సిబ్బంది తప్పకుండా సమావేశానికి వెళ్లాల్సి వస్తోంది. గతంలో మండల కేంద్రంలో కార్యాలయ ప్రాజెక్టు భవనం ఉండడంతో ప్రజలు, అంగన్‌వాడీ సిబ్బందికి ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేది. మండలంలో కనీసం అనువైన ప్రభుత్వ కార్యాలయాలు లేకపోవడం ఎంటని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల అభివృద్ధి కోసం సౌకర్యాలు కల్పించాల్సిన ప్రజాప్రతినిధులు కార్యాలయాలు తరలించడం ఏంటాని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మండల కేంద్రానికి చెందిన ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని తిరిగి ఏర్పాటు చేయాలని అంగన్‌వాడీ సిబ్బంది, మండల ప్రజలు కోరుతున్నారు.

చిట్యాలలోనే ఏర్పాటు చేయాలి



గతంలో మండల కేంద్రంలో ఉన్న ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని తిరిగి చిట్యాలకు కేటాయించాలి. చిట్యాలతో పాటు మొగుళ్లపల్లి, టేకుమట్ల మండలాలకు చెందిన ప్రజలు, అంగన్‌వాడీ సిబ్బంది జిల్లా కేంద్రానికి పోవాలంటే అవస్థలు పడాల్సి వస్తుంది. జిల్లా అధికారులు స్పందించి ప్రాజెక్టు కార్యాలయాన్ని మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలి.

– దొడ్డె శంకర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు

తెలంగాణకు స్ఫూర్తి కొమురంభీం

- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

మల్హర్: తెలంగాణకు స్ఫూర్తి కొమరంభీం అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని కొయ్యూర్‌లో నిర్వహించిన ఆదివా సీ దినోత్సవంలో పుట్ట మధు పాల్గొని ఆదివాసీలతో కలసి ర్యాలీ నిర్వహించారు. కొయ్యూరు ప్రధాన కూడలిలోని కొమురం భీం విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. కొమురం భీం బ్రిటిష్ వాళ్లకు పన్ను ఎందుకు కట్టాలని జల్ జంగిల్ జమీన్ అనే నినాదంతో పోరాటం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో కొమురం భీం పేరు తలవకుండా ఉద్యమం ముందుకు సాగలేదన్నారు. కొమురంభీం స్ఫూర్తితోనే తెలంగాణ సాధించుకున్నామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాసరావు, తాజోద్దీన్, నాయకులు గుంటి రమేశ్ పాల్గొన్నారు.

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం అన్నారం గ్రామంలోని కొమురంభీం కాలనీలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నాయకులు మడే కుమార్, దునే సమ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. జెండా ఆవిష్కరణ చేసి కొమురంభీం సేవలను కొనియాడారు. మాజీ ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య, నాయకులు చంద్రశేఖర్, పెద్ద కిష్టయ్య, కొడిపెల్లి చిన్న మల్లు,



మల్హర్: కొమరంభీం విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



అన్నారంలో ఆదివాసీ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

వెన్నపురెడ్డి మల్లారెడ్డి, అటుకపురం స్వామి, దేవరాజు, కర్ణాకర్, గణపతి, లక్ష్మిరాజు పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్: ప్రపంచ ఆదివాసుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఆదివాసీల సంఘం (కోయ) జిల్లా అధ్యక్షుడు రాంబాబు ఆదివాసీల జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీల హక్కులను కాపాడుకోవాలని, హక్కుల కోసం పోరాటం చేసేందుకు ఆదివాసీలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ సంఘం నాయకులు కుమార్, మూతి వీరస్వామి, బొర్రా సుజాత, సంధ్య పాల్గొన్నారు.

'ఆదివాసీలను అంతమొందించే కుట్ర'

కాటారం: ఆదివాసీలను అంతమొందించే దిశగా కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని అందులో భాగంగానే అడవిలో ఉన్న ఆదివాసీలపై నిర్బంధం, హింస కొనసాగిస్తుందని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధికార ప్రతినిధి లలిత ఆరోపించారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని చిద్నెపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుల లలిత ఆదివాసీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. బహుళ జాతి కంపెనీలకు, కార్పొరేట్ సంస్థలకు అపారమైన ఖనిజ సంపదను దోచిపెట్టడానికి కేంద్రం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. బస్తర్ ప్రాంతంలో 250 పోలీస్ క్యాంపులను ఏర్పాటు చేసి 8 లక్షల పారా మిలటరీ, పోలీసు బలగాలతో నిత్యం కూంబింగ్, బూటకపు ఎన్‌కౌంటర్‌ల ద్వారా అయామక ఆదివాసీలను చంపివేస్తుందని విమర్శించారు. ఆకుల రాజు, పోసక్క, గుంటని మైథిలి, బాలాజీ, కమల, రమ, కోడి గట్టమ్మ, పోలం లక్ష్మి ఉన్నారు.

మంత్రి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

- గాండ్ల సంఘం నాయకుడు చల్ల నారాయణరెడ్డి

కాటారం: గాండ్ల(రెడ్డిగాండ్ల) కులస్తులకు బీసీ సర్టిఫికెట్లు ఇప్పిస్తానని రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆ సంఘం ప్రతినిధి చల్ల నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఆయన నివాసంలో శనివారం గాండ్ల కుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ.. 1974 సంవత్సరంకు ముందు నుంచి రెడ్డిగాండ్ల కులస్తులు మంథని, మహదేవపూర్ తాలుకా తహసీల్దార్ కార్యాలయాల నుంచి బీసీ(బీ) సర్టిఫికెట్లు పొందడం జరిగిందన్నారు. ఈ సర్టిఫికెట్ల ద్వారా గాండ్ల (రెడ్డిగాండ్ల) కులస్తులు విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఇతర రంగాలలో అనేక ప్రయోజనాలు పొందినట్లు తెలిపారు. తమ కులం నుంచి అనేక మంది బీసీ రిజర్వేషన్లలో బీసీ సర్టిఫికెట్ల ద్వారా పోటీ చేసి ప్రజాప్రతినిధులుగా ఎంపికైనట్లు పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు స్పందించి రెడ్డిగాండ్ల కులస్తులకు బీసీ సర్టిఫికెట్లు వచ్చేలా చూసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బొమ్మన భాస్కర్‌రెడ్డి, వెన్నపురెడ్డి మోహన్‌రెడ్డి, నాగుల లక్ష్మారెడ్డి, సూరం మహేశ్, చీర్ల తిరుపతిరెడ్డి, గందు మల్లారెడ్డి, కంకణాల మల్లారెడ్డి, చీర్ల అశోక్‌రెడ్డి, పోటు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చల్ల నారాయణరెడ్డి

జంజిరాల పౌర్ణమి వేడుకలు

మొగుళ్లపల్లి: మండలంలోని వేములపల్లి గ్రామంలో పద్మశాలి కుల సంఘం ఆధ్వర్యంలో జంజిరాల పౌర్ణమి శనివారం వేడుకలు నిర్వహించారు. గాయత్రి హోమం, యజ్ఞోపవీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం గ్రామంలో భక్త మార్కండేయ స్వామి పల్లకీ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.



భక్త మార్కండేయ స్వామి వారిపల్లకీలో భక్తులు